# అంతర్ధానం

శ్రీ యస్. ఆర్. నంది

ఆశ్చర్యం వేసింది. తను ఎక్కడున్నట్టు?

చుట్టూ చూశాడు: శూన్యం. భయం వేసింది. అరుద్దామనుకొన్నాడు: నోరు పెగల్లేదు. ఆశ్చర్యం! తడివి చూసుకొంటె తనే లేడు! తన శరీరం ఏమైనట్టు? మరుగు పడ్డ కొన్ని భూతకాలపు దృశ్యాలు మస్తిష్కంలో మెదల సారంభించాయి. తను చచ్చిపోయాడు.

కాదు, ఆత్మహత్య చేసుకొన్నాడు: శరీరంనించి అంతఃశక్తిని బలవంతాన వేరు చేసేశాడు.

లోకంలో అక్రమాలని, అన్యాయాలని సహించలేక, క్షణక్షణం కూడుల్లాపోతున్నా చిత్రవధ చేస్తున్న ప్రాపంచిక బాధలకి, వ్యధలకి తాళలేక — ఆత్మహత్య చేసుకొన్నాడు.

తను ఒక్కడు, లోకంలోవున్నా ఉడిగినా మిగతా ప్రాణులతో, మానవ వ్యక్తులతో ఎలాంటి సంబంధం లేని సాంఘిక జంతువు.

సాంఘిక సూత్రాలననుసరించి తను తన కుటుంబానికి యజమాని అయ్యాడు. ఒక చిన్న కుటుంబం. తల్లి, భార్య, పిల్లలు, పెళ్ళికావలసిన చెల్లెలు. వీళ్ళందరు తన మీద ఆధారపడినవాళ్ళే.

సుందర ప్రకృతిలో ఆకలి రాక్షసి ఈ యుగంలో మరీ విజృంభించింది. దాన్ని వాకిట్లోనే కట్టెయ్యడానికి ఎన్ని వుపాయాలు ఆలోచించేవాడో!

పగలు ఎముకలు పిండయేటట్టు పనిచేస్తే, ప్రతిఫలం నెలముప్పైరోజులకి అరవైరాళ్లు. ఏం చాలుతుంది? రాత్రిళ్లుగూడ చిల్లర మల్లర పనులు చేసేవాడు.

విశ్రాంతిలేని జీవితానికి పర్యవసానం: రోగాలు, రొష్టులు! పొత్తికడుపునించి బాధ — పంచ ప్రాణాలు ఎగిరిపోయేటట్టు. చచ్చినా బాగుంటేది అని ఏడ్చేవాడు.

అయ్యో! చావంటె మాటలా? చచ్చే వాళ్లందరు ఏం సాధిస్తున్నారు? తను చచ్చిపోతే ఈ యింట్లో ఆడవాళ్లు మర్నాటినించి ఎండనక వాననక పరాయివాళ్ళ పంచల్లో దేవుళ్లాడుతూ, ఒకళ్ళ చేతికీ, నోటికీ చూస్తూ, వాళ్ళేసే ఎంగిలి మెతుకులకోసం, అర్ధాకలితో మడత కుడుముల గుటకలతో కాలాన్ని గడుపుతారే! వాళ్ల వేపుచూసి దయతలచి, ధనవంతులు ఎంగిలి చేత్తో కాకిని కొడతారా?

ఎవరికక్కర్లేదే వాళ్ళ?

మిఠాయికొట్లని చూస్తూవుంటె నోరూరుతుంది; కాని తనదగ్గర డబ్బేది?

డబ్బుగలవాళ్లు తమ పిల్లలకి అజీర్ణమయ్యేది కానకండా తెగ తినిపిస్తారు. వాళ్ళ పిల్లలమీద వాళ్ళకి ప్రేమ ఎంతుందో, తన పిల్లలమీద తనకిగూడ అంతే ప్రేముంది. ప్రేమున్నంతలో సరా? డబ్బేది—డబ్బు!

'మనుష్యుల్ని అర్థం చేసుకొనే మానవత్వం మనుష్యులనించి ఈ యుగంలో మాయమయింది.

'తనతోటి మానవ వ్యక్తిమీద ప్రేమ, దయ, జాలి మృగ్యమయ్యాయి

'నానాటికి మానవుడు స్వార్థజీవి, సంకుచిత వ్యక్తి ఐపోతూ పతనమై పోతున్నాడు.

'లోపల లోపలే కళకళలాడుతున్న లక్షల అగ్నిపర్వతాలు ఎప్పుడో ఒకనాడు హఠాత్తుగా బద్దలవుతాయి. ఆ పరవళ్లు తొక్కే పైశాచికలావాలో ఈ స్వార్థాలు, అసూయలు, సంకుచితాలు కాలి మసై మానవుడు పవిత్ర పరిపూర్ణవ్యక్తి అవుతాడు.'

ఒక మహోద్రేకమైన నగ్న సత్యం!

కాని ఈ మధ్యలో?

తనకి విసుగెత్తింది — అంతరాత్మలో ఏ ప్రబోధం ప్రేరేపించి వూపి కదిపిందో, ఈ భౌతిక బాధలని, శూలపు పోట్లని తాళలేక, సాంఘిక సూత్రాలని, మమతా బంధనాలని తెంచుకొని, బలవంతంగా ప్రాణాలని తీసుకొన్నాడు...ఆత్మహత్య...

భిక్షాలు కిందికి చూశాడు.

భూలోకంలో తన శరీరానికి, కేవలం మట్టికట్టెకి పడి మిగతా వాళ్లు ఏడుస్తున్నారు.

అవి వింటూంటె ఏవిటో తను అదోలా ఐపోతున్నాడు! కడుపులో దేవినట్టనిపించింది. తనలో యింకా మమత, మానవ రక్తం వుందా?

ఊహుఁ! తను యిహ ఆ పరిధిలోకి వెళ్ళకూడదు. అదొక ఊబి. విషపు శూలాలు.

'ఎవడ్రా నువ్వు?'

అధికార పూర్వకమైన కంఠస్వరం వినిపించింది. భిక్షాలు చుట్టూ చూశాడు.

'కళ్లు మిటకరిస్తావేరా? మనుషులున్నారని కాస్త కుడీ యెడమా చూడక్కర్లా?'

'తమవరెవరో నాకు తెలీదుబాబు'

మానవలోకం నేర్పిన గౌరవాలని, మర్యాదలని వ్యక్తంచేసే అనేక నీరు సంబోధనభిక్షాలుని ఈలోకంలోగూడ చనవకపోవడం ఆశ్చర్యమే మరి!

'హోరి వెధవ. చచ్చిన తర్వాతవిడవబొత్తిగా జ్ఞానం పోయినట్టుందే!'

ఈ గొంతుని పసికట్టి భిక్షాలు వినయంగా అడిగాడు:

'తమ రెవరో...?'

దిక్కులు పిక్కటిల్లేటట్టు నవ్వాడా యెదుటి వ్యక్తి.

'తెలీదురా? ఈవూళ్ళోకెల్లా ధనవంతుడని పేరు పొందిన కోటీశ్వరయ్యనిరా నేను'

పేరు విని భిక్షాలు భయపడ్డాడు. చచ్చిన జీవులమీద గూడ ఈయనకి అధికారం వుందా!

'తమ రిక్కడికి యెలా వచ్చారు బాబు?'

'చచ్చిపోయానురా'

ఆయన కంఠంలో ఎంత విచారం! చచ్చినందుకు విచారిస్తున్నాడు!!

'ఎలా బాబు?'

'తెగతిని! కడుపు రోగం వచ్చి...నా భార్య చెబుతూనే వుండేది సుమా. కాని పోగాలం దాపించినవారు......అన్నట్టు, ఆ మాటల్ని పెడచెవినిబెట్టి తెగతిన్నాను. చచ్చాను'

ఏడుపు ముఖం పెట్టాడు.

మొన్ననే ఐదులక్షలతో ధాన్యం మిల్లు కట్టించాను. ప్రభుత్వానికి ఋణం కావాలంటె రెండులక్ష లిచ్చాను. ఇంటి కర్చుకని ఈమధ్య పాతిక రిక్షాలని పూఁరుమీద తిప్పుతున్నాను. ఇంతలో అగస్మాత్తుగా నాకీచావొచ్చింది.

'కాడుతున్నావు. వాడికేం తెలీగురా. రైతులు దొంగఘుండాకొడుకులు. ధాన్యం ధర ఆకాశానికి యెత్తేశారు...తీసుకున్న అప్పుని ప్రభుత్వం యేవో వెధవశాసనాల్ని తయారుచేసి ఎగనామం పెడుతుంది ... రిక్షావాళ్లు రోజుకూలి యివ్వరు. వాళ్లేమవుతారో—పిల్లలంతా ?

ఈ యుగంలో డబ్బే లోకమైనప్పుడు, యిన్ని లక్షల ఆస్తీ విడిచి పెట్టొచ్చి గూడ ఆయన యింకా పిల్లలకోసం యేడుస్తాడేం!

'నా దగ్గర డబ్బుందిరా. లోకంలో ప్రతిదాన్ని జయించాను. కాని ఈ చావుని జయించలేకపోయాను'

'ఈ చావులు మానవశక్తులకి అతీతమైన మహాశక్తి చేతిలో వుంటాయి బాబు. అక్కడ ఈ ఆశలు డబ్బులు పనికి రావు.'

'అయితే మన ఆత్మ లిప్పుడు యెక్కడికిపోతాయి?'

'బలవంతాన చచ్చాం గాబట్టి, మనం మధ్యలోనే దొర్లాడుతాం బాబు'

'ఎంతవరకు?'

'ముక్తనేది లభించేవరకు'

ఇంతలో ఈశాన్యదిశనుంచి ఏదో పెద్ద కాంతి కనిపించింది. అది రానురాను వీళ్ళ దగ్గరకే వచ్చింది.

'ఎవరు మీరు?' ఒక శ్రావ్యమైన కంఠం వినిపించింది.

భీమాలు చెప్పాలనుకొన్నాడు, కాని కోటీశ్వరయ్య వాడి నోరు మూసేసి తనే ముందుగా చెప్పుకొన్నాడు! సవినయంగా



కోటీశ్వరయ్యంతటి వాడు తన భర్తకి వంగి సలాము పెట్టడమేమిటా అని ఆశ్చర్యపోయింది భీమాలుభార్య.

# మహాభారతం ★ మహాపురాణం కాదు

బొంబాయి రాజధానిలో పూనా నగరమందు భండార్కరు పండితుని సంస్మరణార్థమై ప్రతిష్ఠింపబడినటువంటి "భండార్కరు - ఓరియంటల్-రిసర్చి-ఇన్‌స్టిట్యూట్" (భండార్కరు స్మారక ప్రాచ్య విద్యా పరిశోధక సంస్థ) అనే పండిత పీఠమొకటి కలదు. ఈ పండిత పీఠము యిటీవల సంస్కృత మహాభారతము యొక్క అతి ప్రాచీన ప్రతులనన్నింటిని సంపాదించి శ్రద్ధగా పరిశీలించి, పండిత పరిష్కృతమైన "సంస్కృత భారతమును ఆయా వివిధ పాఠాంతరములతో సహా తయారు చేసి ముద్రించుచున్నాడు - డా॥ వి. యస్-సుక్రాంకరుగారు యీ పండిత పీఠమునకు అధ్యక్షత వహించిన ప్రాచీన ప్రతులను శ్రద్ధగా పరిశీలించుచున్నారు-

బహు పురాతన (పురాణ్) ప్రతులను వీరు సేకరించారు. సంస్కృత భారతము యొక్క పురాణ ప్రతులు క్రీస్తు శకము 13 శతాబ్దము నాటివి అనగా (క్రీ శ॥ 1250 లేక 1260) నాటివి మాత్రమే దొరికెను. మరికొన్ని సంస్కృత భారత ప్రతులు క్రీ॥ శ॥ 14 శతాబ్దములో వ్రాయబడినవి దొరికెను. అంతకంటె ప్రాచీనమైన పురాణ ప్రతి సంస్కృత భారతానికి ఎక్కడా లేదు.

కాని జావా ద్వీపంలోని జావా భాషలోనికి తర్జుమా చేయబడిన మహాభారతము క్రీ॥ శ॥ 10 శతాబ్దంలో వ్రాయబడినటువంటిది లభించెను.

తెలుగు భాషలో నన్నారు భట్టు రచించిన మహాభారతము క్రీ॥ శ॥ 11 శతాబ్దములో రచింపబడెను

మహాభారతం ప్రతి ఇంతకంటె పురాణమైనది ఏ భాషలోనూ లభించలేదు.

కాని ఒకప్పుడు మహాభారత కథ యావత్తు క్లుప్తమైన గ్రంథంగా వీరుల కథల గేయాలుగా రచింపబడియుండవచ్చును. ఆ వీరుల కథల సుద్దులుగా రచింపబడిన గ్రంథ రూపము లభించలేదు అని ఆపండిత పీఠముయొక్క అభిప్రాయము-

కనుక ప్రస్తుతం లంభించిన అతి పురాణ ప్రతులను బట్టి యీ సంస్కృత మహాభారత ప్రతి మహా పురాణగ్రంథంగా కన్పించుట లేదు.

# అంతర్లీనం

చేతులు కట్టుకొని—పరిస్థితులు ప్రతికూలిస్తే తల సయితం వాల్చేస్థితిలో.

'నా పేరు కోటీశ్వరయ్య — భూలోకంలో చచ్చిపోయాను. నోరులేని ఆలు బిడ్డల్ని నిస్సహాయస్థితిలో వొదిలి. మీ ఆ మహాశక్తి ఐతే...'

'అవును—ఆ మహాశక్తిని నేనే. కాని నీకు భూలోకానికి తిరిగి పోవడానికి అజ్ఞ యివ్వలేను...ఆఁ నువ్వెవరవు?' భిక్షాలకే ప్రశ్న వినవచ్చింది.

'ఒక దరిద్రుణ్ణి ప్రభూ. కష్టాలు, బాధలు పడలేక ఆత్మహత్య చేసుకొన్నాను"

'ఆత్మహత్యా!'

'అవును. ఇక నేను జీవితంకేసి చూడలేను. లోకంలో ప్రతీవ్యక్తీ అధికారై రకరకాలుగా క్షణక్షణం పొడుచుకతింటున్నాడు. పేదలు కూటికి లేక అలమటించిపోతుంటె, ధనవంతులు లక్షలు లక్షలు పెట్టుబడులతో పరిశ్రమల నే వంకతో విపరీతలాభాలు తీసి, వాళ్ళ యినప్పెట్టెల్లో డబ్బుని మూల్గించుకొంటూ, పేదల్ని కాలికింద నల్లుల్లా చంపేస్తున్నారు.'

'కాదు ప్రభూ — అంతా అబద్ధం — వీడు భౌతికవాది' అరిచాడు కోటీశ్వరయ్య.

'కూటికి లేనివాడికి భౌతికవాదం, ఆదర్శవాదం, అస్తితావాదం ఏమిటిబాబు! ఆకలి అని కాస్త గట్టిగా అరిస్తే అభివృద్ధి నిరోధకుడని జైళ్ళల్లోకి తోసి చంపుతున్నారు'

సృష్టిశక్తి తన చెవుల్ని తానే నమ్మలేకపోయింది. ఏన్నో ఏళ్ళతరబడి ఈలోకం వేపు దృష్టి మరల్చని ఆ మహాశక్తికి యివన్నీ ఆశ్చర్యాన్ని కలిగించాయి. భూలోకంలో ఇన్ని అన్యాయాలు జరుగుతున్నవా! ఈ మానవులు డబ్బుని నైతిక కొలబద్దగా గాకండా నానాభేదాలకి వుపయోగించుకొంటున్నారా?

'సరే. మీకు తిరిగి మీమీ ప్రాణాలు యిస్తాను' ఏభావంతో ఆమాట వచ్చిందో!

కోటీశ్వరయ్య ఎగిరి గంతేశాడు. భిక్షాలు కృంగిపోయాడు!

'అలా కాదు: డబ్బు మధ్య మదించిపోయిన కోటీశ్వరయ్య శరీరంలో భిక్షాలు ఆత్మ - కోటీశ్వరయ్య ఆత్మ భిక్షాలు శరీరంలోకి మారుస్తాను. ఈ ప్రయోగంలో మీరు మానవత్వపు విలువల్ని గుర్తించుకోగలుగుతారు—పోండి'

కోటీశ్వరయ్య ఆగ్రహంతో అసూయతో రేచ్చాడు.

భిక్షాలు, తిరిగి ఆ ఊబిలోపడుతున్నందుకు కుమిలిపోయాడు.

కాని సృష్టిశక్తిని యెదిరించ లేకపోయారు యిరువురూ...

క్షణంలో...దృశ్యం మారింది!

చచ్చిపడున్న భిక్షాలు ఛప్పున లేచాడు. లేస్తూనే సరీరంలో బంధించబడ్డ కోటీశ్వరయ్య ఆత్మ ఆ పూరిపాకని, ఆ కంపుకొట్టే గుడ్డల్ని, ఆడవాళ్ళని చూసి అసహ్యంతో మొదలు పెట్టింది. చనిపోయిన మనిషి తిరిగి బ్రతికినందుకు ఆ యింట్లో వాళ్ళందరు ఆనందంతో మురిసిపోయారు.

కాని కోటీశ్వరయ్య ఆత్మ, తన భవంతికి పోవడానికి భిక్షాలు శరీరానికి ఆజ్ఞ యిచ్చింది.

"లాభం లేదు నేను వెళ్ళను" అంది భిక్షాలు శరీరం.

దహించుకపోతున్న కోటీశ్వరయ్య ఆత్మ ఊర్ధ్వస్వరంతో అరచింది: "ఏం!"

"ఇక్కడ నువ్వు నా ఆజ్ఞకి లోబడి వుండాలి. చచ్చినట్టు ఈ గుడిశల్లో, కంపు కాల్వల్లో వుండాలి. నీకూ, నాకూ సహకారం కుదరకపోతే ఫలితం శూన్యం."

ఇదేవిచిత్రంరా భగవంతుడా అని ఏడ్చింది కోటీశ్వరయ్య ఆత్మ. ఐనా మెల్లగా ఈ ప్రపంచంలో కాస్త కుదురుకొంటె తర్వాత న్యాయస్థానంలో తన స్థితిని చెప్పుకొని తను తిరిగి తన పూర్వపుస్థితిని పొందగలననుకొన్నాడు.

కాని ఆశ్చర్యం! న్యాయమూర్తుల శరీరాల్లో దొంగల ఆత్మలు ప్రవేశించాయి! ప్రధాన రక్షకభటుల ఆత్మలు సామాన్య ప్రజల శరీరాల్లోకి మారాయి! అంతా తల్లకిందులయింది!!

జైళ్లు లేవు, న్యాయస్థానాలు లేవు: వాటి స్థానే నైతికశిక్షణ కేంద్రాలు, మానవత్వ పునరుద్ధరణ పాఠశాలలు తయారయ్యాయి!

ఈ విచిత్రానికి ఆశ్చర్యపోతూ, సృష్టిశక్తిని తిట్టుకొంటూ కోటీశ్వరయ్య ఆత్మ భిక్షాలు శరీరంలో శాశ్వతంగా చిక్కుబడింది. భిక్షాలు శరీరం మర్నాటినించి కూలిపని చేయడం మొదలు పెట్టింది.

ఇక్కడ — కోటీశ్వరయ్య శరీరంలో చిక్కుకున్న భిక్షాలు ఆత్మ, ఆ భవంతిని, ఆ దీపాలని, ఆ నీడకనబడే నేలని, డబ్బుని చూసి తబ్బిబ్బులైపోయింది.

అలవాటు లేని పంచభక్ష్యపరమాన్నాలు తినేసరికి రెండుదినాలు అజీర్ణం పట్టుకొంది.

ఇంతలో కోటీశ్వరయ్య కొడుకు వచ్చాడు.

"నాన్నగారు"

భిక్షాలు ఆత్మ కోటీశ్వరయ్య శరీరంలో


రాజా - పేదా
వెల రూ 2-0-0
తపాలాఖర్చు ప్రత్యేకము
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1



మీ గుజరాతి తలకొప్పుయొక్క



ఆకర్షతను పూర్తిచేయుటకు

చిరకాలము నిలబడు సువాసనతోగూడుకొన్న

కేలిఫోర్నియన్ పాపి

రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు తలనూనెను వాడండి

★ ఉచితముగా దొరకును!

ఈ తలకొప్పునుగురించి సవిస్తరముగా దెలుపు 4వ నంబరు కరపత్రమునకు (మీ భాషను దెలియజేయుచు) అడ్వర్టైజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, పోస్ట్ బాక్స్ 822, బొంబాయి 1కి వ్రాయండి. ఇతర తలకొప్పులనుగురించి దెలుపు కరపత్రములకు ఇకముందువచ్చు ప్రకటనలను చూడండి.

మరియొక దివ్యమైన ఇశాసిమిక్ పరకు



ఇశాసిమిక్ కంపెని లిమిటెడ్, లండన్‌వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది.

CPH. 12-X30 TL

# ★ అంతర్లీనం ★

తుళుక్కు పడింది. వెంటనే "ఊఁ" అనలేక పోయాడు.

"ఆ రిక్షావెధవలు — ఈవాళ వాళ్ళకి కూలిడబ్బులు కిట్టలేదని — మన బాడుగ రెండున్నర యివ్వలేనంటున్నారు"

భిక్షాలు ఆత్మ కించపడింది. తన శరీరం యింతకుముందు బ్రతుకు తెరువుకోసం అలానే పగలనక, రాత్రనక చచ్చిపోయేది. అది తలచుకొంటె యిప్పటికీ భయమేస్తోంది. రిక్షాలు లాగడంలో గల బాధ, కష్టం తనకి తెలుసు. ఆ అనుభవాన్ని, యిప్పుడు తను అధికారంలో వున్నప్పుడు వినియోగించుకోవాలి.

"ఆ రిక్షాలు వాళ్ళకి యిచ్చెయ్ బాబు— ధర్మంగా"

"అదేవిటి నాన్న గారు!"

"పాపం పేదవాళ్ళు—వాళ్ళకి నిజంగా ఈవాళ డబ్బులు దొరకలేదేమో!"

"కాదు నాన్నగారు; వీళ్ళు దొంగ ముండాకొడుకులు; వేషాలు"

కాని ఆ రిక్షావాళ్ళ శరీరాల్లోవున్న ఆత్మలు నిన్నటి కోటీశ్వరులవి, లక్షాధికారులవి అని తండ్రీ కొడుకుల్లో ఎవరికీ తెలీదు.

గాలిగదుల్లో, పంకాలకింద విలాసాలకి అలవాటుపడ్డ ఆ ధనవంతుల ఆత్మలు, ఆ కూలీల శరీరాల్లో చిక్కుకొని, రిక్షాలు లాగమని భీష్మించుక్కూచోడంవల్లే ఆనాటికి డబ్బులు దొరకలేదని గూడ వాళ్ళకి తెలీదు.

ఈ ఒక్క ధర్మంతో ఆ రిక్షావాళ్ళు జై జై నినాదాలు చేశారు.

ధాన్యం మిల్లు చూడానికి వెళ్ళాడు. భూసారాన్ని పిండిపండించి కడుపులు నింపే పేదరైతుల నోళ్ళుకొట్టి లక్షలు లాభాలు తీసే మిల్లులు; బక్కచిక్కి, రక్తంలేక ఎందుకో ఎలాగో బ్రతుకుతున్న కూలీల అస్థిపంజరాలు; వీట్లని చూసేసరికి భిక్షాలు ఆత్మ ఎంతో బాధపడింది.

'ఎందుకీ పని చెయ్యడం' అనుకొన్నాడు. పాపం, పూర్వాశ్రమంలో తను వాట్లలో నలిగి నుసైపోతున్నా ఈ రహస్యం గురించి ఎప్పుడూ యింత అమోఘంగా, తీక్షణంగా, బాధగా ప్రశ్నించుకోలేదు. అలా ప్రశ్నించుకోవాలనే జ్ఞానం గూడ లేకపోయేది!

నెల ముప్ఫైరోజులు రెక్కలు ముక్కలయేటట్టు కష్టిస్తే సగం పొట్టనింపుకోడానికి—బోనులో సర్కస్ సింహాలకి వేసే మేత ముడుతుంది! ఇక మరి ఆ ప్రాణం మీద ఆధారపడి బ్రతుకుతున్న ఆడవాళ్ళ గతి అంతే!

అలా కాకూడదు. ఏ కూలీల రక్తంతో ఈ మిల్లుగోడలు, ముళ్ళచక్రాలు తయారు కాబడ్డాయో వాళ్ళనిగూడ తన హోదాతో సమానం చేయాలి. రాజుగారు తలచుకొంటె......!

లాభాల్లో కూలీలకు వాటా, వాళ్ళు బతికే పందుల పాలకస్థానే గాలి వెలుతురూ కరుణించే గదులు, సౌకర్యాలు, సదుపాయాలు, తిండి, బట్ట—అన్నీ అందరికీ సమానంగా సరఫరా చేయాలని హుకుం జారీచేశాడు.

ఆ సాయంకాలం "భిక్షాలు" యింటికి "కోటీశ్వరయ్య" వెళ్ళాడు.

"భిక్షాలు" పడుకొనివున్నాడు కుక్కిమంచంలో. అతని భార్య వంట చేసుకొంటోంది. పిల్లలు ఆడుకొంటున్నారు బయట. వీళ్ళని చూసేసరికి భిక్షాలు ఆత్మ ఎంతో బాధతో కన్నీళ్లు తిప్పుకొంది.

భిక్షాలు భార్యను పిలచాడు. తనతో తీసుకవచ్చిన పళ్లు, డబ్బుయిచ్చి: "ఇవి నీ పిల్లలకి పెట్టి, ఈ డబ్బుతో పిల్లలకి బట్టలు కుట్టించు"

భిక్షాలు భార్య నిజంగా ఆశ్చర్యపోయింది! నిన్న మొన్నటివరకు పిల్లికి బిచ్చం పెట్టని కోటీశ్వరయ్య స్వయంగా తమ పూరిగుడిసెల దగ్గరకివచ్చి, ధర్మం చెయ్యడం ఆవిడకు విడ్డూరంగానే కనిపిస్తుంది మరి! తన భర్తలో చచ్చి బతికిన తర్వాత ధనవంతుల కుండవలసిన దర్జాలు, హోదాలు కనిపిస్తున్నట్టె, కోటీశ్వరయ్య గూడ చచ్చి బతికిన తర్వాత ప్రజలంటె ప్రేమతో, జాలితో దానధర్మాలు చెయ్యడం, నిజంగా కలియుగమే మారిపోయిందా అనిపిస్తోంది!

లోపల పడుకున్న 'భిక్షాలు' లేచాడు.




వాకిట్లోవున్న 'కోటీశ్వరయ్య' ని చూసి నిలువెల్లా దహించుకపోయాడు. అక్రమంగా, అన్యాయంగా, తన డబ్బుని, మర్యాదని, హోదాని ఆ శరీరంలో దూరి తస్కరించింది చాలక, ఈ ముష్టివెధవలకి ధర్మాలు చేస్తున్నాడు!

"కాస్త తమాయించవయ్యా" అంది భిక్షాలు శరీరం, ఊరకలేస్తున్న కోటీశ్వరయ్య ఆత్మని. "ఎంతకాలం, నీది నీదని నీలాంటి శరీరాలని, ఆత్మలని యిలా చిత్రవధ చేస్తుంటావ్? పోనీ ఆ భిక్షాలు ఆత్మయినా లోకకల్యాణానికి పూనుకొంటె యేడుస్తావెందుకు?'

"అది నా డబ్బు"

"నువ్వు గడించావా?"

"ఆఁ, నా తాత ముత్తాతల నించి వంశ పారంపర్యంగా వస్తున్న హక్కు..."

"ఆ హక్కులకాలం పోయింది గనుకనే ఆత్మలు, శరీరాలు విడిపడి మమతల్ని ప్రేమల్ని మార్చుకున్నాయి. నువ్విప్పుడు భిక్షాలువి. నువ్వు ఈ భిక్షాలు పిల్లల్ని ప్రేమించడం నేర్చుకో"

"నా పిల్లల్ని ఆ భిక్షాలుగాడు అలా ప్రేమించగలడా?"

"ఎందుకు ప్రేమించలేడు? ఆ శరీరం నీదేగా!"

"ఐతే?"

"లోకం రెండే రెండు విధాలుగా చీలిపోయింది. ధనవంతులు; దరిద్రులు. ధనవంతుల ఆత్మలు, శరీరాలు కేవలం ధనికతత్వంతోనే నిండిపోయాయి. అందువల్ల ధనవంతుని వద్దనుంచి ఏదో ఒకదాన్ని వేరుచేసి, దరిద్రునికిస్తే వేడినీళ్ళకి, చన్నీళ్ళు తోడవుతాయి. అప్పుడే మానవులకు యిక ఈ అసూయలు, అస్తాస్త్రులు, భయాలు, తత్వాలు ఎలా కలుగుతాయి?"

కోటీశ్వరయ్య ఆత్మ కాసేపు మౌనం వహించింది. భిక్షాలు శరీరం అతన్ని లేపింది. మెల్లగా బయటకు వచ్చాడు.

భిక్షాలు భార్యతో మాటాడుతున్న కోటీశ్వరయ్య భిక్షాలుని చూసి ఠప్పున నిలబడ్డాడు. వినయంగా తలవంచి చేతులు జోడించి "నమస్కారం బాబూ" అన్నాడు.

భిక్షాలు భార్య కోటీశ్వరయ్యంతటివాడు తన భర్తకి వంగి సలాము పెట్టడమేమిటా అని ఆశ్చర్యపోయింది!

కోటీశ్వరయ్య ఆత్మలో యింకా అహం చావలేదు.

"నువ్వా అతనితో బహువచనంలో మాటాడు" అంది భిక్షాలు శరీరం, లోపలి కోటీశ్వరయ్య ఆత్మతో.

కోటీశ్వరయ్య ఆత్మ ఏమనుకొందో ప్రతి నమస్కారం చేసింది. 'కోటీశ్వరయ్య' నవ్వుకొన్నాడు.

'నన్ను క్షమించు భిక్షాలు! అంది భిక్షాలు శరీరంలోని కోటీశ్వరయ్య ఆత్మ.

ఎవరికీ వినిపించని పరిభాషలో ఆ రెండు ఆత్మలు మాటాడుకొన్నాయి.

'అదేఁవిటి బాబు అలా అంటారు' అంది భిక్షాలు ఆత్మ కోటీశ్వరయ్య శరీరంలో నించి.

'ఇంతవరకు నాకు పేదరికమంటె ఏవిఁటో తెలీదు. ఈ దారిద్ర్యం గురించి పైకి డాబు మాటలాడ్డమే తెలుసునుగాని వీటిలోపలి బాధ నాకు తెలీదు. నాదగ్గర లక్షలకొద్దీ డబ్బుంది. దాన్ని వీళ్ళకోసం వినియోగించు. ఇక నువ్వూ నేను భేదం లేకండా భూలోకాన్ని స్వర్గం చేసుకొందాం."

భిక్షాలు ఆత్మ చిరునవ్వు నవ్వింది.


'ఐతే మనం శరీరాలు మార్చుకుందాం'

"వద్దు భిక్షాలూవద్దు, ఆత్మ, శరీరం ఆ ధనపిశాచపు వాతావరణంలోపడి మళ్లీ తోడుదొంగలవుతాయి. మళ్ళీ నేను గతాన్ని మరచిపోతాను. నీకు పేదరికమంటె ఏవిఁటో తెలీబట్టే ఆ రిక్షాలని పేదవాళ్ళకి యిచ్చేశావు. మిల్లు లాభాల్లో వాళ్ళకి లాభాలిచ్చి మానవత్వాన్ని గుర్తించావు ఇనపపెట్టెలోని డబ్బుతో పేదలకి యిళ్ళు కట్టిస్తున్నావ్. నీకు మమత, ప్రేమ వుండబట్టి శరీరసంబంధమైన నా పిల్లల్ని, ఆత్మసంబంధమైన నీ పిల్లల్ని సమానంగా చూసుకొంటున్నావ్. ఈలోకం యిప్పుడు నా, నీ భేదాలవల్లే కదా వేరుపడిపోతోంది. ఆ అంతరం లేకండా 'నా,నీ'ల రెండింటినీ ఒక వ్యక్తిలోనే వుంచుకోగలిగాం. మనం యిప్పుడు పరిపూర్ణ వ్యక్తులం. ఇప్పుడు మన్ని ఏ స్వార్థాలు, అసూయలు, నీ నా భేదాలు అంటవు. మనం పరిపూర్ణుల మయ్యాం"

భిక్షాలు ఆత్మ నవ్వింది.

ఉహుఁ, కోటీశ్వరయ్య శరీరంలో భిక్షాలు ఆత్మ.

అదికాదు! కేవలం పరిపూర్ణ మానవ వ్యక్తి పరితృప్తిగా నవ్వాడు. ★


రీటా

హిందూ దేశ మంతటా దొరకును



అమృతమువంటి

అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తిని. పటుత్వమును చేకూర్చును సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి.

30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

మదనమంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్‌స్టోర్సు పార్కురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్డు

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి



సర్‌జీవన్ శిలాజిత్ లేహ్యము




శిలాజిత్ హిమాలయా పర్వతమునుంచి తీసి చైతన్యమిచ్చు అపూర్వ మూలికలనుంచి తయారుచేసినలేహ్యము. వాయువు, వాతము, పుష్టము, పిత్తము వీటన్నిటికిని గుణము నిచ్చు లేహ్యము విద్యార్థులకు జ్ఞాపకశక్తియు హెచ్చును. శిశువులకు దేహపుష్టి కలుగచేయును. స్త్రీలకు కలుగునటువంటి సర్వ వ్యాధులను నివారించును.

44 దినములకు డబ్బా 1 కి రు 5-4-0. 22 దినములకు డబ్బా 1 కి రు 3-4-0.

పోస్టేజీ ఉచితము.

నీలగిరి డిపో, 151, బియ్యంపేట చౌకో - బెంగుళూరు సిటీ.

అప్పటమైన నీలగిరి తైలమును నీలగిరి డిపోయందు అడగండి.